మహిళల్ని మహారాణులు చేస్తాం


సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


సమావేశానికి హాజరైన మహిళలు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: మహిళల్ని మహారాణులు చేయాలన్నదే తమ సంకల్పమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వైఎస్సార్ ఆసరా మూడోవిడత కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెగా చెక్కును ఆవిష్కరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం పసుపు-కుంకుమ పేరుతో మహిళలను మోసం చేసిందన్నారు. అన్ని రంగాలలో తమ ప్రభుత్వం మహిళలకు అగ్రస్థానం కల్పిస్తోందన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల ముంగిటకు వస్తున్నామని, మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరువవద్దని, మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. జగనన్న సీఎం అయ్యాక మహిళా సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకాల ద్వారా బత్తలపల్లి మండలానికి మూడు విడతల్లో రూ.33 కోట్లు మహిళల ఖాతాలకు జమ చేశారన్నారు. ఆసరా మూడో విడతలో భాగంగా 6,485 మంది మహిళా సభ్యుల ఖాతాలకు రూ.5.63 కోట్లు నగదు విడుదలైనట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇన్నాళ్లూ బయటకు రాని టీడీపీ నాయకులు ఎన్నికలు సమీపిస్తుండడంతో మాయమాటలతో మోసగించేందుకు వస్తున్నారని, మహిళలు మోసపోకూడదని సూచించారు. చంద్రబాబు చేసిన అప్పులు వారి అనుయాయులు బాగుపడడానికి ఖర్చు చేశారని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో తండ్రి పేరు చెప్పుకోలేని స్థితిలో తాత పేరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తోడేళ్ల గుంపును బెదరగొట్టాలని, వారు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని హితవు పలికారు. అంతకు ముందు ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీపీఎం చేయూత రమణప్ప, ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వరరెడ్డి తదితరులు ప్రభుత్వ పాలన, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత తదితర వాటి గురించి వివరించారు. సమావేశంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ శ్రీదేవి, ఏపీఎం సుదర్శన్‌రాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు రామాంజినమ్మ, ప్రభుకుమారి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటికీ సంక్షేమం

• ఎమ్మెల్యే సిద్దారెడ్డి


సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్: 'నవరత్నాల'తో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. బుధవారం కదిరి మున్సిపాలిటీ 1,2 సచివాలయాల పరిధిలోని 4,5 వార్డుల్లో 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డికి పూలమాలలు,మంగళహారతులతో వార్డు ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అక్కడే కొన్నింటిని పరిష్కరించారు. సిమెంట్ రోడ్డు, డ్రైన్ వేయించాలని, డ్యామేజ్ అయిన వాటిని పునరుద్ధరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజినీరుతో మాట్లాడి వాటికి సంబంధించిన ఎస్టిమేట్ సిద్ధం చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు అందించే విధంగా చూడాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్నా ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నేరుగా ఖాతాల్లోనే డబ్బు జమ చేస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రాధాన్యత కల్పించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి, వార్డు కౌన్సిలర్లు రంగారెడ్డి, ఖాశీం, షబ్బీర్, మహమ్మద్, సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాధిక్, ప్రణీత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నారాయణరెడ్డి, అయూబ్, శంకర్, జెడ్పీటీసీ రాధాబాయ్, తదితరులు పాల్గొన్నారు.

వారంలోపు నమోదు చేయండి..

తలుపుల: మండలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్, పీఆర్‌లలో పనులు పూర్తి చేసిన వాటికి వారంలోగా బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎమ్మెల్యే సిద్దారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఎంపీపీ రఫినాయక్, పీఆర్ డీఈ మదుసూదన్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్క కాంట్రాక్టర్ నష్టపోకుండా ఆన్‌లైన్‌లో ప్రతి పనిని తప్పకుండా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, మాజీ సర్పంచులు పురుషోత్తరెడ్డి, పయాజ్ అహమ్మద్, నరసింహారెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి క్రిష్టారెడ్డి, జేఏసీ కన్వీనర్ టోపీరమణ, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విరాళం అందజేత


దాతలకు శ్రీవారి క్యాలెండర్ అందజేస్తున్న చైర్మన్ గోపాలకృష్ణ

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అన్నదానానికి బెంగళూరుకు చెందిన లలితకుమారి రూ. లక్ష చెక్కును ఆలయ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలను దుశ్శాలువలతో సన్మానించి, తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రాజ్, రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాస్‌లకు రూ. 25 వేలు..

కదిరి అర్బన్: మండల పరిధిలోని మొటుకుపల్లి ఆర్డీటీ కేంద్రంలో 250 మంది దివ్యాంగుల ఉచిత బస్‌పాస్ రెన్యువల్‌కు రూ. 25 వేల విరాళాన్ని నల్లచెరువు పారిశ్రామికవేత్త పాలెం సుధాకర్ అందజేశారు. ఆర్డీటీ కేంద్రంలో దివ్యాంగుల మేళాలో ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. దివ్యాంగుల ఉచిత బస్‌పాస్ రెన్యువల్‌కు ఆర్థికసాయం చేసిన సుధాకర్‌ను వారు అభినందించారు. అనంతరం రెన్యువల్ పాసులను దివ్యాంగులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ సెక్టార్ లీడర్ కే.శివమూర్తి, సిబ్బంది బాలరాజుతో పాటు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం పనులకు భూమి పూజ


పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: బత్తలపల్లిలో ఇటీవల తాగునీటి సమస్య ఏర్పడడంతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం తాగునీటి పథకం పనులకు భూమి పూజ నిర్వహించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.8.5 లక్షలు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సోమశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య తదితరులున్నారు.

ప్రాధాన్యత ఇచ్చే వారి వెంటే కురుబలు


మాట్లాడుతున్న కురుబ సంఘం నాయకులు

బత్తలపల్లి: ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ పార్టీ నాయకుల వెంటే కురుబలు ఉంటారని కురుబ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పావురాల జగదీష్ పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లిలోని శ్రీకోటి సాయిలిపి డిగ్రీ కళాశాలలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16న జిల్లా కురుబ యువజన సంఘం సమావేశం శ్రీకోటి సాయిలిపి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే రోజు నూతన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర కురుబ యువత అధ్యక్షుడు వశికేరి రమేష్ ఆధ్వర్యంలో యువజన కమిటీలు ఏర్పాటవుతాయన్నారు. ఆసక్తి ఉన్న కురుబ యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బండి వీరనారప్ప, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, కోటి నరేష్, కోటి సురేష్, కప్పల సుదర్శన్, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

16న కురుబ సంఘం యువజన కమిటీ ఎన్నిక

పుట్టపర్తి టౌన్: ఈనెల 16న బత్తలపల్లి కోటి సూర్యప్రకాష్ కళాశాలలో కురుబ సంఘం యువజన కమిటీని ఎన్నుకుంటున్నట్లు కురుబ సంఘం నాయకులు తెలిపారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలో సాయి ఆరామంలో కురుబ సంఘం నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాశ్ బాబు , రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి విఠల్ హాజరవుతారన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం


ప్రభుత్వ పనితీరుపై ఆరా తీస్తున్న కోటి సుర్యప్రకాష్ బాబు, నాయకులు


గాండ్లపెంట మండలం మలమీదపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బత్తలపల్లి: దేశానికే ఆదర్శంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికవడం ఖాయమని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు తెలిపారు. బుధవారం బత్తలపల్లి మారుతినగర్‌లో 'నువ్వే మా నమ్మకం జగన్' అనే కార్యక్రమాన్ని సర్పంచు అక్కిం కాశమ్మతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నకు సీఎంగా అవకాశం ఇవ్వాలన్నారు. అదేవిధంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలన్నారు. అందుకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. పలువురు తాము సిద్ధమంటూ ప్రకటించారు. అనంతరం లబ్ధిదారులను ప్రశ్నలను అడిగారు. ఇంటికి జగన్ స్టిక్కర్ అతికించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, షేక్షావలి, బాబ్‌జాన్, షాషు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'

ముదిగుబ్బ: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ముదిగుబ్బలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పాలన గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్టిక్కర్లను ఇంటి గోడలకు అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ భాస్కర్, చంద్రాయుడు, కిరణ్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు, వలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

కొత్తచెరువు: 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బుధవారం కొత్తచెరువులోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని తెలిపారు. కార్యక్రమంలో మటన్ శంకర్, నాయకులు గిరి, సుబ్బారావు, అశోక్, వెంకటరాముడు, క్రిష్ణమూర్తి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ..

గాండ్లపెంట: మండల పరిధిలోని 7 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ భారతి, సర్పంచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

అండగా నిలవండి.. ఆశీర్వదించండి


సంక్షేమ పథకాలను తెలియజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీ చెరువు: జనసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓడీ చెరువు గ్రామ సచివాలయం-1 పరిధిలోని మారేవాండ్లపల్లి, బాబాసాహెబ్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజాసంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ వివరాలను తెలియచేస్తూ తమను ఆశీర్వదించాలని కోరారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించి గడప గడపకూ వెళ్లారు. మహిళలకు ప్రభుత్వ పనితీరును స్వయంగా ఎమ్మెల్యే వివరించారు. పథకాల ద్వారా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలియజేశారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్ప, తహసీల్దార్ శ్రీధర్, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి,కన్వీనర్ రాజునాయుడు,టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, సర్పంచు గోవిందు,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాష, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ఆనందరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎద్దుల వెంకట రంగారెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు ఎద్దుల రామ సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు డీలర్ రమేష్, జబీవుల్లా, రమణరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మాధవరెడ్డి, తదితరులున్నారు.

పరామర్శ

ఓడీ చెరువు: ఓడీ చెరువు మండలం ఇనగలూరు గొల్లపల్లి, మిట్టపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకుల కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. ఇనగలూరు గొల్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మిట్టపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఎమ్మెల్యే నాగు ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఆ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

బీసీ ఉపకులాలను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని, సంబంధిత జీవోను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత బంజారా సమితి నాయకులు బుధవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని బాబాసాహెబ్‌పల్లిలో వినతి పత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం జిల్లా యూత్ కార్యదర్శి రాజునాయక్, మండల అధ్యక్షులు ఎం.వీ.రమణనాయక్, ఉపాధ్యక్షులు గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బాలాజీనాయక్, రత్నాబాయి, రమేష్‌నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీకాల పంపిణీ

తాడిమర్రి: మండలంలో గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం వైద్య సిబ్బంది చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. తాడిమర్రి, నార్సింపల్లి, ఎం.అగ్రహారం, పెద్దకోట్ల, దాడితోట, కునుకుంట్ల, చిల్లవారిపల్లి తదితర గ్రామ సచివాలయాల పరిధిలోని ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు చిన్నారులకు బీసీజీ, ఓపీవీ, ఐపీవీ, డీపీటీ, ఎంఎంఆర్, నిమ్మోనియా, రోటా వైరస్ తదితర వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా వారు గర్భిణులు, బాలింతలు ఆరోగ్య సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, చేపలు, గుండ్లు, మాంసం తదితర పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే వ్యాధులు సోకవని తెలిపారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

కదిరి అర్బన్: పాలిసెట్-2023 రాయనున్న విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9010222175 సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం

కదిరి అర్బన్: మండల పరిధిలోని కాలేపల్లిలో ఈ నెల 11న ఆటో డ్రైవర్ భూషణ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సాయం స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రకాష్, సర్పంచ్ రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ లోకేష్, సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, మాధవరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

కంటి అద్దాల అందజేత

పుట్టపర్తి అర్బన్: జిల్లాలోని పలు బాలల సంరక్షణా కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు రెడ్ క్రాస్ సొసైటీ, ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా కంటి అద్దాలు అందజేశారు. బుధవారం సిబ్బంది జగరాజుపల్లి మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్ట్, పుట్టపర్తిలోని హ్యాపీ హోం, కర్ణాటక నాగేపల్లిని హోలిసిటీ మినిస్ట్రీ హోం, ప్రేమ ధర్మ చారిటబుల్ ట్రస్ట్, బత్తలపల్లిలోని ఆర్డీటీ మనో వికాస కేంద్రం లోని 42 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఆర్డీటీ మెదడు పక్షవాత కేంద్రం, హెచ్ఐవీ బాధిత చిన్నారులకు నలుగురికి అద్దాలు అందజేసినట్లు రెడ్‌క్రాస్ జిల్లా శాఖ కోఆర్డినేటర్ రమేష్, ఎల్‌వీ ప్రసాద్ కోఆర్డినేటర్ రఫిక్ తెలిపారు. మంగళకర ట్రస్టీ ఆర్యాప్రకాష్, రంజిత, ప్రిన్సిపాల్ బిందుజా, సిబ్బంది యాగ్నేష్ తదితరులున్నారు.

14న వాహనాల వేలం పాట

కదిరి టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల14న ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ మధు తెలిపారు. వేలం పాటలో పాల్గొనువారు 10 శాతం ధరావత్తు చెల్లించాలన్నారు. గంట ముందు వచ్చి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

నేడు మోదుగులకుంటలో 'గుడ్‌మార్నింగ్'

తాడిమర్రి: మండలంలోని మోదుగులకుంట గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు. జయప్రదం చేయాలని ఆయన కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

తాడిమర్రి: మండలంలో నిడిగల్లు ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పురంధరబాబు బుధవారం అధికారులకు వినతి పత్రం అందించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వారు ఈఓపీఆర్డీ కామాక్షిని కలసి సమస్యను వివరించారు.

ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎంపిక

ధర్మవరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ధర్మవరం తాలుకా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలోని మార్కెట్‌వీధిలో ఏన్న పాత మున్సిపల్ కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యదర్శి ఎన్నికల అధికారిగా బాబాఫకృద్దిన్, ఉప ఎన్నికల అధికారిగా వేమారెడ్డిలు వ్యవహరించి నూతన కమిటీని ఎంపిక చేశారు. ధర్మవరం తాలూకా అధ్యక్షుడుగా ఉక్కుశిల శివయ్య, కార్యదర్శిగా మహేంద్రనాథ్, అసోసియేట్ అధ్యక్షుడుగా అశోక్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్‌రెడ్డి, జయశ్రీ, మనోహర్‌బాబు, లతమ్మ, ఓబిలేసు, జిలాన్‌భాష, జాయింట్ కార్యదర్శులుగా రంగనాయకులు, రాంభోజీనాయక్, మల్లేశ్వరమ్మ, కె.చంద్రశేఖర్, గౌతమి, శ్యామల, ట్రెజరర్‌గా వరప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమణారెడ్డి తదితరులను వారు ఎంపిక చేశారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

ధర్మవరం రూరల్: భూసార పరీక్షలతో అధిక దిగుబడులను సాధించవచ్చునని జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు సనావుల్ల అన్నారు. బుధవారం స్థానిక పోతుకుంట రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షలు, పొలాల్లో మట్టి నమూనాల సేకరణపై వ్యవసాయ సిబ్బందితో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి చెన్నవీరాస్వామి, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుండీ డబ్బు అందజేత

కొత్తచెరువు: 'స్పందించు సాయమందించు' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్డీటీ సంస్థ ద్వారా హుండీలను ఏర్పాటుచేశారు. స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన హుండీలో పలువురు వేసిన మొత్తాలను బుధవారం లెక్కించి రూ.10 వేల నగదును ఆర్డీటీ సీఓ గంగాధరకు గ్రంథాలయ అధికారి జయరాం అందజేశారు.

కారు ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలు


యువకుడిని 108లో ఆసుపత్రికి తీసుకెళ్తున్న దృశ్యం

నల్లచెరువు: మండల పరిధిలోని ఉప్పార్లపల్లి సమీపంలో కారు ఢీ కొన్న ప్రమాదంలో మహబూబ్ బాష అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఉప్పార్లపల్లికి చెందిన మహబూబ్ బాష అనే యువకుడు వ్యక్తిగత పనుల నిమిత్తం బుధవారం ద్విచక్ర వాహనంలో నల్లచెరువుకు వెళ్లి పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి బయలుదేరాడు. ఉప్పార్లపల్లి సమీపంలో మలుపు వద్దకు రాగానే అదే గ్రామం నుంచి వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో యువకుడి కాలి కుడి పాదం విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టరు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వరలక్ష్మి తెలిపారు.

నేడు గడప గడపకూ..

నల్లచెరువు/ఎన్‌పీకుంట: ఉబిచర్ల సచివాలయ పరిధిలోని నడింపల్లి, సుబ్బరాయని పల్లి, ఎగువపల్లి, ఎన్‌పీకుంట మండలంలోని బలిజపల్లి పంచాయతీలో గురువారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వెంకటగారిపల్లెలో..

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లిలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతారు.